# సమయమందును అసమయమందును నిరీక్షణ ఉంచుట

2021 గాను సందేశము

ఉధారముగా , ఖర్చును సహితం లెక్కించకుండా  తమను తామే సంపూర్ణంగా ఇచ్చే స్త్రీ , పురుషులు అస్యంఖ్యాకికంగా ఉండడం వలన ఈనాటి ఆందోళన మరియు  అనిశ్చితి సమయాల్లో కూడా మానవత్వం ముందుకు సాగగలుగుతుంది.

గత కొన్ని నెలలుగా, యువతలో చాలా మంది తమ భవిష్యత్తు గురించి వారివారి  ఆందోళనలను పంచుకున్నారు: భవిష్యత్తుపై ఎటువంటి భరోసా తమకు దిశానిర్దేశం చేయగలదని ? ; అంతటా  అనిశ్చితి ఉన్న ఈ సమయంలో తాము దేనిని విశ్వసించగలమని ? ; ఇంకా లోతుగా ఆలోచిస్తే ఎందుకోసం  బ్రతకాలి ? అనే  నిరాశలో ఉంటే! అదే సమయంలో వేరు కొన్ని స్వరాలు తమ గళాలను పైకెత్తి ,  లేచి " మనం భయభ్రమలను వీడి ఆశ యొక్క సంకేతాలపై శ్రద్ధ వహిస్తూ నిరాశను నిరోధించాలని " చెబుతున్నారు.[1]

## ఆశ యొక్క సంకేతాలకు శ్రద్ధ

మహమ్మారి ప్రబలిన ప్రస్తుత పరిస్థితిలో, ప్రపంచంలోని అత్యధిక ప్రాంతాలలో పెరుగుతున్న అభద్రతను మనము గమనించగలము. కఠినమైన రాజకీయ నిర్ణయాలు అవసరం, కాని సంఘీభావం మరియు సామాజిక స్నేహం మనం అనివార్యంగా ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇతరులకు సహాయం చేయడానికి అనేక మంది ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు. వారి ఈ ఔదార్యం , పరస్పర సహకారం భవిష్యత్ రహదారి కాగలదు.

మన ఉమ్మడి ఇల్లైన ఈ గ్రహాన్ని కాపాడటానికి చాలా మంది యువత తమ శక్తులంన్నింటిని ఒడ్డుతున్నారు! ఇలాంటి కార్యక్రమాలు అనేకం మొదలు పెట్టబడుతున్నాయి: వాతావరణ అత్యవసర పరిస్థితులకు అన్నింటికినీ సమాధానాలు ఇవ్వకుండా, పర్యావరణంపై మరింత గౌరవప్రదమైన జీవన విధానాల వైపు వెళ్ళడానికి,
అవి ఇప్పటికే మనలను అనుమతి ఇచ్చాయి. మరి విశ్వాసులైనవారికి, భూమిని ఒక బహుమతిగా, మనకు సంరక్షణకు ఆ దేవుడు అప్పగించినారు.

అన్యాయం యొక్క తీరుతెన్నులను గురించి ప్రజలకు మరింత అవగాహన ఏర్పడింది, ఈ అవగాహన కొన్నిసార్లు గత అనుభవాలన ఏర్పడింది కావొచ్చు. దురదృష్టవశాత్తు అధికారంఎల్లప్పుడూ అందరికీ మంచిని అందించడానికి

[1] ఏ కార్యక్రమం లేదా వ్యక్తి నాకు భరోసాకు సంజ్ఞగా ఉన్నారు? అనే ఈ సందేశానికి ప్రతిస్పందన తెలియజేసేందుకు 2021వ సంవత్సర కాలానికి గాను 15 నుండి 35 సంవత్సరముల వయస్సుగల యువతి , యువకుల స్పందన స్పష్టమైన ఉదాహరణలతో వివరించడానికి ఆహ్వానిస్తున్నాము. రానున్న కొన్ని నెలల్లో ఈ మీ ప్రతిస్పందనలు వచన , దృశ్య వివిధ రూపాలలో  ప్రచురించబడతాయి.అందు కొరకు సంప్రదించండి solidarity@taize.fr

ఉపయోగించబడలేదు. ఇటువంటి దురదృష్టకర నేపథ్యంలో, నిరాశ మరియు కోపం గ్రహించదగినదే. మన సమాజాన్ని విడదీస్తున్న ఈ శక్తులకు న్యాయం మరియు శాంతి స్థాపకులుగా ఉండటానికి ఎవరు ధైర్యం చేస్తారు?[2]

ఇప్పటికే 1989 లో, బాసెల్‌లో జరిగిన యూరోప ఖండ చర్చిల సమావేశంలో ప్రతి ఒక్కరు "సాధ్యమైనంత పర్యావరణ అనుకూలమైన జీవనశైలిని అవలంబించాలని పిలుపునిచ్చింది: దీని అర్థం, ఇతర విషయాలతోపాటుగా, విద్యుత్ శక్తి వినియోగాన్ని తగ్గించడం, ప్రజా రవాణాను ఉపయోగించడం మరియు వ్యర్థాలను పరిమితం చేయడం"
ఇప్పటికే 1989 లో, బాసెల్‌లో జరిగిన యూరోప ఖండ చర్చిల సమావేశంలో ప్రతి ఒక్కరు "సాధ్యమైనంత పర్యావరణ అనుకూలమైన జీవనశైలిని అవలంబించాలని పిలుపునిచ్చింది: దీని అర్థం, ఇతర విషయాలతోపాటుగా, విద్యుత్ శక్తి వినియోగాన్ని తగ్గించడం, ప్రజా రవాణాను ఉపయోగించడం మరియు వ్యర్థాలను పరిమితం చేయడం"

తైజేలో , పర్యావరణ సంరక్షణ వైపు మా ప్రయత్నాలను కొనసాగిస్తున్నాము. ఇందులో మాకు సహాయపడటానికి, అన్ని ప్రతిపాదనలు స్వాగతించబడతాయి (www.taize.fr/eco).

## సోదరులు మరియు సోదరీమణులుగా జీవించడం

నిజమే , వర్తమానకాలంలో ఉన్న కష్టమైన వాస్తవాల మధ్య,అనుకూలతకు అవకాశమే లేని సమయంలో వికశిస్తున్న ఆశల తలుకులను చూడవచ్చు.అందు వలన, మనము విభిన్నమైన ఎంపికలు చేసిన వారితో - అనేక తెగల క్రైస్తవులతో, ఇతర మతాల విశ్వాసులతో, మరియు అజ్ఞేయవాదులు లేదా నాస్తికులతో , సంఘీబావం మరియు భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్న వ్యక్తులతో మనం కలిసి రావాలి సోదరత్వంతో జీవించినప్పుడు అణగారిన వారితో , నిరాశ్రయులు,వృద్ధులైన స్త్రీ పురుషుల, అనారోగ్యం లేదా ఒంటరిగా, ఇబ్బందుల్లో ఉన్న పిల్లలు, వికలాంగులు, వలసదారులు కలిసి ఉన్నప్పుడు ఆనందం పునః జీవనమోతుంది.
జీవిన పరిస్థితులు హాని కలిగించేవిగా మారవచ్చు. మానవత్వపు బలహీన లక్షణాలను ఈ మహమ్మారి బహిర్గతం చేస్తోంది. గతం కంటే ఒకరికొకరు అవసరం నేటి పరిస్థితుల్లోనే ఎక్కువగా ఉంది.: "ఎవరూ ఒంటరిగా రక్షింపబడలేదు" అనే విషయాన్ని జగద్గురువు ఫ్రాన్సిస్ గారు తన విశ్వజనీన లేఖ ఫ్రటెల్లి టుట్టిలో మనకు బలంగా గుర్తు చేస్తారు. మరియు మన నిజమైన గుర్తింపును మనము కనుగొనలేమని "మనః పూర్వకంగా లేకుండా, ఇతర ప్రదేశాలలో ఏమి జరుగుతుందో సవాలు చేయకుండా, ఇతర సంస్కృతులచే సుసంపన్నం చేయడానికి బహిరంగంగా లేకుండా, మరియు ఇతర ప్రజలను ప్రభావితం చేసే విషాదాలకు సంఘీబావం మరియు ఆందోళన లేకుండా "

[2] వాతావరణ మార్పుల మరియు కార్బన్ ఉద్గారాలను తగ్గించే పోరాటంలో, మార్చగలిగే వాటిని మార్చడానికి మన అనుసరిస్తున్న పద్ధతులను ప్రశ్నించుకోగలమా? ఈ ప్రయత్నంలో క్రైస్తవ సంఘాలు పాల్గొంటున్నాయి: "గ్రీన్ చర్చిల" నెట్‌వర్క్ వంటి క్రైస్తవ మత కార్యక్రమాలు ప్రపంచంలోని వివిధ దేశాలలో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి.

వ్యక్తుల మధ్య మరియు ప్రజల మధ్య సంబంధాలలో, పోటీతత్వం నుండి సహకార స్వభావానికి మరలుదాం. స్థానికంగా, జాతీయంగా మరియు అంతర్జాతీయంగా పరస్పర సహకారం మరియు సంఘీభావాన్ని ప్రోత్సహించే సంస్థలకు లేదా సంఘాలకు మద్దతు ప్రకటిదాం.

## నమ్మకం - సమక్షంలో నమ్మకం

తైజే నందు, యువత దేవునిపై విశ్వాసంలో స్థిరంగా ఉండటకు  కొత్త మార్గాలను అన్వేషిస్తున్నట్లు మేము గమనించాము. నమ్మిక అంటే ఏమిటి?ఒకవేళ దేవుడు ఉన్నట్లయితే, ఆ భగవంతుడు చరిత్రలోను మరియు మన జీవితాలలోను ఉనికి కలిగి ఉన్నాడా?

ఈ ప్రశ్నల నేపథ్యంలో, భగవంతుని స్థాయిని  మన ఆలోచనల స్థాయికి దించకుండా ఉండటం చాలా ముఖ్యం.భగవంతుడు మన ఊహలకు మించి అనంతమైనవాడు.మనం  ప్రేమ మరియు సత్యం అనే వాటి విషయమై దాహంకొని ఉన్నాము . మన అంతరంగ తీర్థయాత్రలో ఏ స్థాయిలో ఉన్నా,ఆ పయనం ముందుకు కొనసాగించే కోరిక గలిగిన వారమై ఉన్నాము . కానీ, “నమ్మిక యాత్రికులు” గా ఉన్న మనం, మన ప్రశ్నలనే కాక మన నమ్మకాలను కూడా పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటూ కలిసి ఉండుకు సాగవచ్చును.

"విశ్వాసం అనేది దేవునిపై ఒక సాధారణ నమ్మకం, మన జీవితకాలంలో విశ్వాసము వెయ్యి రెట్ల పెరిగినా ...మనందరిలో సందేహాలు కూడా ఉండవచ్చు" అని బ్రదర్ రోజర్ అన్నారు.

నమ్మకం అనేది మొదట మన ఉనికి యొక్క లోతుల్లో మరియు అనంత విశ్వంలో ఉన్న ఉనికిని విశ్వసించడం అని అర్థం కాదా?ఆ ఉనికి ప్రత్యేము మరియు సంపూర్ణ సత్యమైంది కాదా! తనను తాను విధించుకోని ఉనికి, కానీ ఒక రకమైన శ్వాసక్రియగా ప్రతి క్షణం,నిశ్శబ్దంగా,  కొత్తగా దానిని స్వాగతించగలము. భగవంతుడు ఎవరు అనే ఓ సంశయము ఉన్నప్పటికినీ, మన సందేహాలతో సంబంధం లేకుండా ఓ కారుణ్యహస్త ఉనికి మన వెంట ఎప్పుడు ఉంటుంది.

## ఒక కొత్త హోరిజోన్ తెలుసుకునే

ఓ శ్రద్ధగల ఉనికి: ఈ రహస్యంపై సువార్త ఎటువంటి ప్రకాశమానాన్నిస్తుంది?

యేసు ఈ శ్రద్ధగల ఉనికి నుండే చివరి వరకు జీవితాన్ని ఆకర్షించాడు;ఆ ఉనికి స్పందనకై నిరంతరం  శ్రద్ధగలవాడై ఉన్నాడు. ఇది అతనికి అంతర్గత కాంతి, దేవుని శ్వాస, పరిశుద్ధాత్మ ప్రేరణ అయి ఉన్నది.

సిలువపై మరణ వేదన పొందుతున్నప్పుడు

బాధ మరియు సంపూర్ణ ఏకాంతం యొక్క లోతుల నుండి, ప్రతిదీ అర్థరహితంగా అనిపించినప్పుడు, అతను తన పరిత్యాగ భావాలను కేకలో రూపంలో తీసుకు వచ్చాడు, కాని  దేవుని: “నా దేవా, నా దేవా, నన్నేలా విడనాడితివి? ” అని మాత్రమే సంబోధించాడు.ద్రోహము గావించబడినప్పుడు, హింసకు గురైనప్పుడు, మరణమునకు ఖండించబడినప్పుడు యేసు ప్రేమను లోతైన చీకట్లలోనికి తీసుకువచ్చాడు. కానీ, ఆ ప్రేమ సైతాను క్రియల కంటే బలమైనదిగా ఉందని చూపబడింది. ఆయన జీవించి ఉన్నాడనే ఉహాతీతమైన, నమ్మశక్యం కానీ వార్తను

మేరీ మాగ్దలీన అటుపై అపొస్తలులు అందరికి తెలియజేశారు: . దేవుని ప్రేమ ద్వేషాన్ని మరియు మరణాన్ని స్వాదీనం చేసుకుంది.

ఈ మంగళకర వార్తకు కట్టుబడిన వారై ఆదిమ క్రైస్తవులు అమితానందం పొంది, దానికి సాక్ష్యమిచ్చారు: ఇక నుండి క్రీస్తు సజీవదేవునితో ఉన్నవాడై ఉన్నాడు. క్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా ఈ విశ్వమంతటిని నింపి, ప్రతి మానవుడిలో కూడా వశిస్తుంటాడు. క్రీస్తు పేదలతో సంఘీభావం కలిగి వారికి న్యాయం చేస్తాడు; అయన చరిత్ర మరియు సృష్టి యొక్క నెరవేర్పు; అయన మరణం తరువాత ఆనందం యొక్క సంపూర్ణతతో మనల్ని స్వాగతిస్తాడు.
మానవ హింసకు మించి, పర్యావరణ విపత్తులు మరియు వ్యాధులకు మించి, సరికొత్త అక్షం తెరిచి ఉంది. దానిని మనము గ్రహించగలమా?

## విషయాన్ని గ్రహించే విషయంలో మార్పు

క్రీస్తు పునరుత్థానం ద్వారా వెల్లడైన ఈ అక్ష నుండి, ఒక కాంతి మన ఉనికిలోకి ప్రవేశిస్తుంది. మళ్లీ మళ్లీ అది భయం యొక్క నీడను పారద్రోలి, జీవన నీటి వసంతాన్ని చిలకరిస్తుంది; దీని వల్ల ప్రశంసల ఆనందం విస్ఫోటన కావింపబడుతుంది.
తత్ఫలితంగా , ఒక రకమైన అనిర్వచనీయమైన ఆకర్షణను మనం రహస్యంగా గ్రహించవచ్చు. సమస్త మానవాళిని మరియు విశ్వమంతటినీ దేవుని ప్రేమలో ఒదిగించుటకు క్రీస్తు చివరి వరకు ప్రోగుచేస్తుంటాడు. మరియు అతను తన ఈ కార్యములో మమల్ని భాగస్వాములను చేస్తాడు.
క్రీస్తు మనలందరినీ సంఘములో భాగస్వాములనుగా చేస్తాడు. ప్రతి ఒక్కరినీ చేర్చడానికి మన స్నేహాన్ని విస్తృతం చేయడానికి మేము సిద్ధంగా ఉండాలి. క్రీస్తు మన శత్రువులను కూడా ప్రేమించమని అడుగుతాడు; అతని శాంతి వ్యతిరేక దేశాలను కూడా పునరుద్దరిస్తుంది.[3]

---

[3] మహమ్మారి ప్రబలిన ఈ క్లిష్టమైన సమయాల్లో, దైవ సంఘము మానవ కుటుంబంలో సోదరభావాన్ని ప్రోత్సహించవలసి ఉన్నది. అనేకమైన అలాంటి సూచనలులో ఇక్కడ మూడు సూచనలు గమనించ గలము:

మన సమాజాలను మరింత మానవ సహజత్వంలోనికి మార్చడానికి, వైరుధ్యాలను తగ్గించే విధంగా మనము ఒకరినొకరు వింటూ , అర్థం చేసుకుంటూ మరియు మన విభేదాలలో కలిసి నడవడాన్ని నేర్పించాలి. అందరి మాటను విని అందరిని కలసి నడవడానికే దైవసంఘము పిలువబడింది. ఏ క్రైస్తవ సమాజం చెందని వారు కూడా ఈ సంభాషణలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారా?

అనేక మంది వలసదారులను , శరణార్థులను, బహిష్కరించబడిన వ్యక్తిని లేదా కుటుంబాన్ని స్వాగతించడం వలన మన విచారణలకు లేదా సమాజాలకు ఓ గొప్ప ఉత్సాహం తేవొచ్చు.ఎక్కవ శాతం దేవాలయానికి వెళ్ళని వ్యక్తులే తరచూ ఇలాంటి వారిని స్వాగదించడంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉంటారు. ఇటీవలి సంవత్సరాలలో తైజోలో మాకు కలిగిన అనుభవం ఇది,అనేక దేశాల నుండి వలస వచ్చిన వారినే కాక మా దెగ్గర ప్రాంతలకు చెందిన వారిని కూడా మేము స్వాగతించాము.

ఆహ్వానించే సమాజంగా ఉండటం అంటే సమస్యల్లో ఉన్నవారి మాట వినడమే. చాలా చోట్ల అందరి సమగ్రతను కాపాడటానికి దేవుని సంఘము పురోగతి సాధించాల్సిన అవసరం ఉంది. కొన్నిసార్లు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక బాధలకు కారణమయ్యే శక్తి నిర్మాణాలు వాటిలో అభివృద్ధి చెందుతాయి. తైజోలో మేము కూడా, ఈ విషయంలో మా సత్యమైన పనిని కొనసాగిస్తున్నాము (www.taize.fr/protection).

**క్రీస్తు మన చూసే విధానాన్ని మార్చునుగాక: ఆయన ద్వారా ప్రతి మానవుడి గౌరవాన్ని, సృష్టి సౌందర్యాన్ని మనం మరింత స్పష్టంగా గుర్తించగలుగుదుము గాక. క్రీస్తులో లోతుగా నాటబడి ఉన్నందున , అల్పమైన నమ్మకంలో ఉన్నప్పటికిని ,ఆయనలో నిరీక్షణ మళ్ళీ మళ్ళీ ఆశను చిగురిస్తోది. నిర్మలమైన ఆనందం మనలో నింపుతూ , దేవుడు ఈ భూమిపై మనకు అప్పగించిన బాధ్యతలను స్వీకరించే ధైర్యమును ఇస్తుంది.**

ఈ సందేశాన్ని ధ్యానించాలి అని అనుకునే మీ ప్రతి ఒక్కరితో, నేను ప్రార్థన ద్వార ఏకీభవిస్తున్నాను. Brother Alois

---

యేసూ, మీ మంచితనమునకు మరియు మీ తగ్గింపు తనమునకు మేము మిమ్మల్ని స్తుతిస్తున్నాము. మీ వినయము ద్వారా దేవుని వెలుగు మీ జీవితమంతా ప్రకాశించినది. ఆ కాంతి ఈ రోజుల్లో మా హృదయాల్లో ప్రకాశిస్తుంది. అది మా గాయాలను నయం చేస్తుంది , మా బలహీనతలను మరియు మన అనిశ్చితులను జీవితాలను జీవ ఊటలుగా, సృజనాత్మక శక్తిగా, విశ్వాసపు బహుమతిగా మార్చగలదు. ఈ దేవుని వెలుగు మాపై ప్రకాశింపజేయడం ద్వారా, మేము సమయమందును అసమయమందును నిరీక్షించగలము.

---

కొనసాగించుటకు ముందు ,ధ్యానమునకు కొన్ని దైవ వాక్యములు

- మరియమాత తన స్తోత్రగీతములో: "దేవుడు అధిపతులు ఆసీనముల నుండి పడద్రోసి దీనులను లేవనెత్తెను [...] అతను ధనికులను వట్టి చేతులతో పంపివేసెను. (లూకా 1: 46-56 )
- యేసు తల్లి అయిన మరియ, సమూలమైన మార్పు కొరకు గాఢమైన ఆశతో, ప్రేమ మరియు సున్నితత్వాన్ని ఏకం చేయగలిగింది.
- యేసు " తండ్రి పంపు ఆదరణకర్త నేను మీకు చెప్పినట్లు అన్ని విషయములను బోధించి , మీకు అన్ని విషయములు జ్ఞప్తికి తెచ్చును " (యోహాను 14:15-31)
- యేసు మనందరినీ ఒంటరిగా వదిలిపెట్టలేదు. తన మరణమునకు ముందు, తన ప్రత్యక్షత శిష్యులకు పరిశుద్ధాత్మ ద్వారా ఎల్లపుడు ఉండునని వాగ్దానము ఇచ్చారు. క్రీస్తు అనుచరులుగా జీవించడం కొరకు ఆత్మ మనలో నివసిస్తు, మనకు ఓదార్పునిస్తు, మనలను నిలబెట్టుకుంటుంది.
- ఆకాశం సంతోషించును గాక, భూమి ఆనందంగాక. సముద్రం హర్షించును గాక, సమస్తమును. పొలాలు సంతోషించునుగాక, వాటిలో ఉన్నవన్నీయు; అడవిలో ఉన్న చెట్లన్నీ ఆనందంతో పాడునుగాక. సృష్టి అంతా ఆయన ఎదుట సంతోషించును గాక.భూమికి న్యాయం చేయ ఆయన తప్పక వేంచేయును. (96 వ కీర్తన చదవండి)

- అనేక  కీర్తనలు దేవుణ్ణి స్తుతించమని మనలను  ఆహ్వానిస్తున్నాయి. దైవ స్తుతులు పాడునది కేవలము మానవులు మాత్రమే కాదు; కాని సమస్త సృష్టి పాల్గొనును. మన నివాస అవసరము అయినందున మాత్రమే మనము సృష్టిని రక్షించుకోవాలనుకోవడం లేదు, కాని మన ఉనికి అందు ఉన్నందున , మనం దానిలో ఒక భాగం కాబట్టి మరియు దేవుని అందమైన జీవన నమునలమైనందున మాత్రమే!

## 2021లో విశ్వాస తీర్ధయాత్ర

భూమిపై ఈ విశ్వాస తీర్ధయాత్ర కొనసాగును. ప్రస్తుత అనిశ్చితి పరిస్థితులలో నూతన విధానాల ఆచరణకు పోత్సహిస్తుంది, అలాంటి కార్యక్రమమే ఈ అంతర్జాల వినియోగం: లాక్డౌన్ కాలం ఒకరితో ఒకరు సంభాషించడం ఎంత విలువైనదో చూపించింది.

మహమ్మారి కొనసాగుతున్నందున, ప్రణాళిక వేసిన విధంగా అన్ని సమావేశాలు జరుగగలవా లేదా అనేది స్పష్టంగా తెలియదు, కాని 2021 లో నమ్మకపు తీర్ధయాత క్రింది విధంగా నిర్వహించాలని మేము ఆశిస్తున్నాము:

- ఆరోగ్య పరిస్థితులు అనుకూలిస్తే తేజే నందు వారాంతపు సమావేశములు
- అనేక ప్రాంతాలు, ఖండల్లో నివసించే తేజే సహోదురులతో అంతర్జాలంలో సమావేశాలు
- 2021 జులై 14 నుండి 18 వరకు యువ మహమ్మదియ ,క్రైస్తవుల వారాంతపు స్నేహము
- 2021 ఆగస్టు 22 నుండి 29 వరకు 18 నుండి 35 సం. వారికి ధ్యాన వారము
- 2021 డిసెంబరు 28 నుండి 2022 జనవరి 1 వరకు టూరిన్ నగరంలో యూరోపా సమావేశాలు
- చివరిగా, 2021లో పవిత్ర భూమిలో చేయదలచిన నమ్మకపు తీర్ధయాత్ర 2022లో జరుప ఆశిస్తున్నాము. తేదీలు తెలుపబడును.